క్లుప్తంగా...

ఆలయాభివృద్ధికి కృషిచేస్తా



విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో కాంగ్రెస్ నేతలు

మల్లాపూర్: దుర్గానగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షుడు వీఎస్ ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ర్యక్రమం నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి ఆయన రూ.20 వేలను అందజేశారు. మేడ్చల్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పత్తి కుమార్, కాంగ్రెస్ సీనియర్ పార్టీ నేతలు పసుల ప్రభాకర్‌రెడ్డి, నాచారం డివిజన్ మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, కొంపల్లి బాలరాజ్, నాచారం డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నెమలి కొండ సునీల్‌రెడ్డి, ఆకుల రాకేష్, ఉమా, స్వర్ణ, సుష్మ తదితరలు పాల్గొన్నారు.

పేదలందరికీ వైద్య సేవలు అందాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బోడుప్పల్: ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్ అన్నారు. చెంగిచర్ల ఇందిరానగర్ కాలనీలో ఆదివారం రామంతాపూర్ జె.ఎస్.పి.ఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో క్యాంపు ఆఫీసర్ డాక్టర్ పొన్నం అనిల్‌కుమార్, డాక్టర్లు రుబీనా, కీర్తి, సురేందర్, శ్రావణి పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటా



ఆయుష్మాన్ భారత్ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మారెడ్డి

రామంతాపూర్: నేతాజీనగర్‌లో ఆదివారం బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానికులకు ఆయుష్మాన్ భారత్ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని ట్రస్ట్ అధ్యక్షుడు బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, మధ్య తరగతి ప్రజలు ఈ కార్డును ఉపయోగించుకుని ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రిలో ఉచితంగానే వైద్య సహాయం పొందవచ్చని అన్నారు. పేదలకు ఏ చిన్న కష్టం ఎదురైనా తనకు సమాచారం అందించాలని, అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో పలువురు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

అల్వాల్ సీఐ గంగాధర్ బదిలీ

అల్వాల్: అల్వాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ.గంగాధర్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అమన్‌గల్ నుంచి జి.ఉపేందర్‌రావు అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. గంగాధర్ కమిషనర్ ఆఫీస్‌లోకి క్రైమ్ విభాగానికి బదిలీ అయ్యారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అల్వాల్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సురేష్ వివరాల ప్రకారం.. మూడు చింతలపల్లి పోతారంకు చెందిన జే.కిరణ్(24) ఆదివారం ఉదయం అమ్మకు మందులు తేవడం కోసం అల్వాల్‌కు వచ్చి తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా హకీంపేట్ డిపో వద్ద వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. తీవ్ర గాయాలపాలైన కిరణ్ అక్కడిక్కే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నగర విద్యార్థి ఉపాధి కల్పనకు సన్‌స్టోన్ తోడ్పాటు

సాక్షి, సిటీబ్యూరో: విద్యార్జనకు మాత్రమే కాకుండా చక్కని ఉద్యోగాన్ని సొంతం చేసుకోవడంలోనూ ప్రముఖ ఎడ్యుటెక్ స్టార్టప్ సన్‌స్టోన్ సహకరిస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. తాజాగా ఎంబీఏ పూర్తిచేసిన నగర విద్యార్థి హరీష్‌రాజుకు నగరంలోని ఒక ప్రముఖ ఫైనాన్షియల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా నియమితుడైన నేపథ్యంలో అతడిని సన్‌స్టోన్ కో ఫౌండర్ సీఓఓ పీయూష్ నంగ్రూ అభినందించారు. ఇకపై కూడా విద్యార్థుల ఉపాధి కల్పనకు తమ సహకారం కొనసాగుతుందని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు.

హామీలే 'మాయ'..?

నిధులు లేమితో ఆగిన ఎస్ఎన్‌డీపీ పనులు

- కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభోత్సవం
- 16 నెలలు దాటినా ముందుకు కదలని వైనం
- వర్షాకాలంలో భయపడుతున్న కాలనీవాసులు



చెంగిచెర్లలో పనుల ప్రారంభోత్సవంలో మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి తదితరులు(ఫైల్)

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన స్ట్రాటెజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్ఎన్‌డీపీ) పనులు నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయాయి. 16 నెలల క్రితం మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ చేతులమీదుగా చెంగిచర్లలోని చింతల చెరువు వద్ద ఎంతో ఆర్భాటంగా పనులకు ప్రారంభోత్సవం చేశారు. కానీ ఇప్పటి వరకు పనులు ముందుకు సాగడం లేదు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని బోడుప్పల్‌లో ముంపునకు గురయ్యే కాలనీల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

2020లో ముంపునకు గురైన కాలనీలు

2020 సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో పలు కాలనీలు అతలాకుతలమయ్యాయి. చాలా కాలనీల్లోని ఇళ్లలోకి నీరు వచ్చి వంట సామాగ్రి, వస్తువులు తడిసిపోయి నిరాశ్రులయ్యారు. మంత్రులు కేటీఆర్, చామకూర మల్లారెడ్డి ముంపునకు గురైన కాలనీల్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముంపు సమస్యకు సత్వర పరిష్కారం చూపుతామని ప్రజలకు హామీ ఇచ్చారు.

నాలా పనులకు రూ.110 కోట్లు మంజూరు

బోడుప్పల్, పీర్జాదిగూడ నగర పాలక సంస్థల పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఫ్లడ్ వాటర్ క్లోస్డ్ చానల్, మురుగునీటి కాల్వల నిర్మాణ పనుల కోసం ఎస్ఎన్‌డీపీ నిధులు రూ.110 కోట్లు మంజూరు చేశారు. బోడుప్పల్ నగర పాలక సంస్థకు రూ.60 కోట్లు, పీర్జాదిగూడ నగర పాలక సంస్థకు రూ.50 కోట్లు కేటాయించారు. 2022 సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, మంత్రి చామకూర మల్లారెడ్డి చేతులమీదుగా చెంగిచర్లలోని చింతల చెరువు వద్ద ప్రారంభోత్సవం పనులను చేపట్టారు. కానీ బోడుప్పల్‌లో ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు.

ఎస్ఎన్‌డీపీ పనుల్లో గందర గోళం..

తొలుత నుంచి ఎస్ఎన్‌డీపీ పనుల కోసం తయారు చేసిన డీపీఆర్ విషయంలో, నాలా అలైన్‌మెంట్‌లో గందరగోళం నెలకొంది. అధికారులు, పాలకవర్గంలో ముఖ్యులు ఈ విషయాలను బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. నిధుల విషయంలో కూడా తొలుత మంత్రి చామకూర మల్లారెడ్డి, అధికారులు, పాలకవర్గం రాష్ట్ర ప్రభుత్వం రూ.110 కోట్లు ఇస్తుందని ప్రచారం నిర్వహించారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం లోన్ కింద మంజూరు చేస్తుందని, దాన్ని తిరిగి దశలవారీగా చెల్లించాలని ప్రచారం మొదలైంది. బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్లకు ఎలాంటి సంబంధం లేకుండా టెండర్ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టింది. ఇటీవల కాలంలో మరలా బోడుప్పల్ నగర పాలక సంస్థకు కేటాయించిన రూ.60 కోట్లకుగాను తొలుత నగర పాలక సంస్థ 30 శాతం నిధులు అంటే దాదాపు రూ.21 కోట్లు చెల్లిస్తే పనులు ప్రారంభమవుతాయని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. నగర పాలక సంస్థలో నిధులు లేకపోవడంతో చెల్లించలేదు. దీంతో పనులు పూర్తిగా ఆగిపోయాయి.

లోటు బడ్జెట్‌లో బోడుప్పల్ నగర పాలక సంస్థ

బోడుప్పల్ నగర పాలక సంస్థ 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.5,514.69 బడ్జెట్ ఉంది. వాటిలో 60 శాతం జీతాలు, పారిశుద్ధ్య నిర్వహణ, కరెంట్ బిల్లులు, హరితహారం, డీజిల్, లోన్ల చెల్లింపులకు ఖర్చు అవుతోంది. మిగతా 40 శాతంలో అంటే రూ.22 కోట్లలో ఎస్సీ, ఎస్టీ బస్తీలో మౌలిక వసతులు, పార్కులు, జిమ్స్, వార్డులవారీగా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. కానీ మంత్రి చామకూర మల్లారెడ్డి, పాలకవర్గం, అప్పటి అధికారులు అవగాహన లేక రూ.22 కోట్లకు బదులుగా రూ.34 కోట్ల పనులకు తీర్మానం చేసింది. దీంతో 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.12 కోట్ల లోట్ బడ్జెట్ ఏర్పడింది.

రూ.35 లక్షలకు పైగా ప్రజాధనం వృథా

ఎస్ఎన్‌డీపీ పనుల పేరుతో అధికారులు, పాలకవర్గం రూ.35 లక్షలకు పైగా దుబారా చేశారు. కేటీఆర్ ప్రారంభోత్సవ వేడుకలకు, డీపీఆర్ రిపోర్టు, నాలుగు, ఐదుసార్లు అలైన్‌మెంట్ మార్పు పేరుతో నగర పాలక సంస్థ ప్రజాధనాన్ని ఖర్చు చేసింది.

అరిచేతిలో ప్రాణాలు..

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బోడుప్పల్‌లోని లోతట్టు ప్రాంత కాలనీవాసులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. మంత్రులు కేటీఆర్, చామకూర మల్లారెడ్డి ఇచ్చిన హామీని అమలుచేయకపోవడంతో స్థానిక ప్రజల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

వైభవంగా చిలుకానగర్ బొడ్రాయి ఉత్సవాలు



చిలుకానగర్‌లో బొడ్రాయి ఉత్సవాల్లో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్: ఉప్పల్ చిలుకానగర్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న బొడ్రాయి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పెద్దఎత్తున భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఆదివారం గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా డప్పు చప్పుల్లు, డోలు, సన్నాయి వాయిద్యాలతో రెండు రోజులుగా చిలుకానగర్‌లో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ కన్వీనర్ జల్లి మోహన్, కో– కన్వీనర్ ముక్కాల రామకృష్ణ, కోశాధికారి దాసరి కృష్ణ తదితరులు పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను ఘనంగా చేశారు.

ప్రముఖులు తాకిడి..

చిలుకానగర్ బొడ్రాయి ఉత్సవాల సందర్భంగా ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మందముల పరమేశ్వర్‌రెడ్డి, మల్కాజిగిరి ఏసీపీ నరేష్‌రెడ్డి, సీఐ గోవిందర్‌రెడ్డి, ఉప్పల్, చిలుకానగర్ గ్రామ పెద్దలు హాజరయ్యారు.

మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటాం

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ తదితరులు

రామంతాపూర్: రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం ఉప్పల్‌లో చేస్తున్న పర్యటనను అడ్డుకొని బంద్ పాటిస్తామని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం రామంతాపూర్ బీజేపీ కార్యాలయంలో కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్‌రావు, కక్కిరేణి చేతన హరీష్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని, కేటీఆర్ వెంటనే రూ.50 కోట్ల నిధులు విడుదల చేసి తర్వాతే ఉప్పల్‌లో పర్యటించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో రామంతాపూర్‌లోని భగవతి బస్సులు దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీ ఇంత వరకు నెరవేరలేదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉప్పల్ పారిశ్రామికవాడలోని పలు పరిశ్రమలపై కన్నేసి అందులోని కార్మికులను అక్రమంగా తొలగించి ఆ పరిశ్రమలోని యంత్రాలను తరలించి పరిశ్రమల భూములను కబ్జా చేసి ప్రభుత్వ పెద్దలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న చెరువుల పరిస్థితి దారుణంగా ఉందని, మిషన్ కాకతీయ పథకం ఏమైందని నల్ల చెరువు, రామంతాపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువు, హెచ్ఎంటీనగర్ ఎర్రకుంట, కాప్రా, చర్లపల్లి చెరువులు కబ్జాలకు గురవుతూ మురుగు నీరుతో దుర్గంధంగా మారాయని, స్థానిక ఎమ్మెల్యే కానీ, అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించిన తర్వాతే మంత్రి కేటీఆర్ ఉప్పల్‌లో అడుగు పెట్టాని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

మల్కాజిగిరి: రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాల అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను ఆదరించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. ఆదివారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పీవీఎన్ కాలనీలో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఏ రాష్ట్రంలో కూడా జరగని అభివృద్ధి మన రాష్ట్రంలో జరిగిందన్నారు. కేసీఆర్ పట్టుదల, తెలంగాణ అభివృద్ధిపై ఉన్న ఆకాంక్షతోనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, నాయకులు సత్యమూర్తి, జీఎన్వీ సతీష్‌కుమార్, బాబు, సత్యనారాయణ, సంపత్, కిషోర్, ఉమాపతి, బ్రహ్మయ్య, వెంకటేష్, కన్న తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్రియులకు రుచికరమైన వంటలు



బిర్యానీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ చెఫ్స్ బిర్యానీ హౌస్‌ను ఆదివారం బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజన ప్రియులకు రుచికరమైన వంటలు అందించేందుకు మరో కొత్త బిర్యానీ సెంటర్ వెలిసిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్ గౌడ్, చీరాల నర్సింహ, బిర్యానీ హౌస్ నిర్వాహకులు తనీష్‌రెడ్డి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



పద్మారెడ్డిని సత్కరిస్తున్న పెద్దలు

బోడుప్పల్: నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఆయన ఉత్తమ ప్రజా సేవకుడు అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా ఎస్ఐఎస్ కాలనీ శ్రీవెంకటేశ్వర శివాంజనేయ స్వామి దేవాలయం కమిటీ, డివిజన్ పెద్దలు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో చామకూర తిరుపతిరెడ్డి, భిక్షమాచారి, బాలాజీ నాయక్, గడ్డం మానిక్ ప్రభు, బాల్‌రెడ్డి, మల్లయ్య, సత్యనారాయణ, భిక్షంగౌడ్, ఆంజనేయులు, నిరంజన్‌రెడ్డి, మల్లేష్ తదితరులున్నారు.

హోమియో వైద్యానికి విస్తృత ప్రచారం కల్పించాలి



హోమియో ఫిజిషియన్ కాన్ఫరెన్స్ ప్రారంభిస్తూ..

రామంతాపూర్: రామంతాపూర్‌లోని ఇందిరా ఇంపీరియల్ గార్డెన్‌లో ఆదివారం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజిషియన్ స్టేట్ కాన్ఫరెన్స్‌ను ప్రభుత్వ ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ లింగరాజు సంస్థ జాతీయ అధ్యక్షుడు తన్నీరు హుస్సేన్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండి ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ వ్యాధులను తగ్గించే హోమియోపతి వైద్యానికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గుండెపోటు వ్యాధుల విషయాలపై అదేవిధంగా హోమియోపతి పద్ధతిలో క్యాన్సర్ నివారణపై చర్చించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి దాదాపు 500 మంది హోమియోపతి ఫిజిషియన్, వివిధ కాలేజీ నుంచి డెలిగేట్స్‌తో పాటు డాక్టర్ జి.రమేష్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఐఐహెచ్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌వి స్వామి, సెక్రటరీ డాక్టర్ ఎంఎస్ రాజు, చాప్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ మధు, వారణాసి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



అల్వాల్: యువతకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పద్మశ్రీ అవార్డు గ్రహీత డంబి శ్రీకాంత్ అన్నారు. టీం సాయి స్పోర్ట్స్ ఉత్సవ్‌లో భాగంగా బొల్లారంలోని స్పోర్టివ్ ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టులో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఆదివారం జరిగాయి. డంబి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేసారు. నిర్వాహకులు టీంసాయి, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్, హనుమంతరావు, మధుసూదన్‌రెడ్డి, రవి, కిరణ్, అజిత్, సాయి, కరుణశ్రీ, పద్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



అల్వాల్: అల్వాల్ మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్‌లో యశోదమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు విక్రమచంద్ర, మున్నూరు కాపు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సంఘం పేద విద్యార్థులకు ఆదివారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సుర్నిల నర్సింగ్‌రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మున్నూరు కాపు సంఘం తరపున సంఘం పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సంఘం సభ్యులు బండారి సత్యనారాయణ, జి.నర్సింగ్‌రావు, మేడ వెంకట సురేష్‌కుమార్, విక్రమ్‌చంద్ర, భిక్షపతి, శ్రీశైలం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక



కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్ భగవాన్‌కాలనీ అధ్యక్షుడిగా కె.దామోదర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జానయ్య, కోశాధికారిగా మల్లేష్, ఉపాధ్యక్షులుగా వై.రాజేశ్వర్‌రెడ్డి, ఎస్. ఆంజనేయులు, జి.భూపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా జి.ఉపేందర్‌రెడ్డి, టి.వీరస్వామి, కె.నాగేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్.ఈశ్వర్‌రెడ్డి, బి.వెంకట్‌రెడ్డి, సీహెచ్ శ్రీనివాస్, సలహాదారులుగా కె.రాంచంద్రారెడ్డి, వి.శ్రీధర్‌రెడ్డి, ఎ.దశరథం, రామచంద్రప్ప నియమితులయ్యారు.

కాంగ్రెస్ గెలుపునకు కష్టపడాలి

డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్



యాదగిరికి నియామక పత్రం అందజేస్తున్న నందికంటి శ్రీధర్

గౌతంనగర్: మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ఉపాధ్యక్షుడిగా గౌతంనగర్ డివిజన్‌కు చెందిన ముత్యం యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్, మల్కాజిగిరి సర్కిల్ బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రవేశపెట్టే మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. నూతనంగా నియమితులైన యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన పార్టీ పెద్దలు రేవంత్‌రెడ్డి, నందికంటి శ్రీధర్, వెంకటేష్‌యాదవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి, హరిశంకర్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మైనార్టీ అధ్యక్షుడు షేక్, నాయకులు ఫరీద్, సానాది శంకర్, శ్రీనివాస్, సతీష్, భరత్, ప్రభాకర్, జహంగీర్, ఆకాష్, సూర్యప్రకాష్, హబీబ్ తదితరులు ఉన్నారు.

నేడు ఉప్పల్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

ఉప్పల్: ఉప్పల్ స్కైవాక్ వంతెన ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రాక సందర్భంగా పోలీసులు సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి ఉప్పల్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

- ఘట్‌కేసర్ నుంచి ఉప్పల్ రింగ్ రోడ్డు వైపు వచ్చే వాహనాలను టయోటా షోరూం నుంచి భగాయత్ లేఅవుట్ మీదుగా నాగోల్ వైపు, అలాగే యూ టర్న్ తీసుకుని ఉప్పల్, రామంతాపూర్ వైపు వెళ్లాలి.
- నాగోల్ నుంచి ఉప్పల్, హబ్సిగూడ, సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సిన వారు ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి రామంతాపూర్ రోడ్డు క్రికెట్ స్టేడియం దారి మీదుగా ఏక్‌మినార్ మజీద్ నుంచి తమ గమ్యాన్ని చేరుకోవాలి. సికింద్రాబాద్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే వారు నేరుగా వెళ్లవచ్చని ట్రాఫిక్ అధికారులు తెలిపారు.

ప్రత్యేక పార్కింగ్ స్థలాలు..

ఉప్పల్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో నిర్వహించే మంత్రి కేటీఆర్ సభకు భారీ ఎత్తున అభిమానులు వచ్చే అవకాశం ఉన్నందున ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణతో పాటు మెట్రోస్టేషన్ వద్ద ఉన్న ప్రైవేట్ స్థలాల్లో పార్కింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు.

ఘనంగా బేతి స్వప్నరెడ్డి జన్మదిన వేడుకలు

హబ్సిగూడ: ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సతీమణి, హబ్సిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ బేతి స్వప్నరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హబ్సిగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేయించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం రవికుమార్, సుధాకర్, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, బాబుయాదవ్, గోపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గిరిబాబు, ముత్యంరెడ్డి, డాక్టర్ బీవీ.చారి, ముస్తాక్, రాజు, లక్ష్మీనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, శివ, రెడ్డినాయక్, లింగానాయక్, రవినాయక్, కృష్ణ, రెహమాన్, నర్సింహ, శ్రీధర్, యాదమ్మ, భాగ్యలక్ష్మీ, ధనలక్ష్మీ, రాజ్యలక్ష్మీ, మహబూబీ, రజిత, సబిత తదతరులు పాల్గొన్నారు.



హబ్సిగూడలో మాజీ కార్పొరేటర్ స్వప్నరెడ్డి జన్మదిన వేడుకలు

బహుజనులంతా ఏకం కావాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



సర్దార్ పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

కుషాయిగూడ: రాజ్యాధికారం కోసం బహుజనులంతా ఏకం కావాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. గ్రేటర్ పరిధిలోని మీర్‌పేట్–హెచ్‌బీకాలనీలో ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న విగ్రహ ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బహుజనుల హక్కుల సాధన కోసం పెత్తందార్లకు ఎదురొడ్డి పోరాడిన సర్దార్ పాపన్నను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మునుగంటి రాంప్రదీప్, కమిటీ చైర్మన్ ముత్యం వెంకన్నగౌడ్, మల్లేష్, కృష్ణగౌడ్, దూసరి నవీన్‌గౌడ్, ముఖేష్‌గౌడ్, శరబయ్య, సాయన్నగౌడ్‌తో పాటుగా స్థానిక నేతలు సందీప్‌యాదవ్, కరుణాకర్, మురళీచారి, అమరేందర్ పాల్గొన్నారు.